# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేదీ : 25 జూన్, 2018.

ముఖ్యమంత్రి సన్మానాల పేరిట అధికార దుర్వినియోగానికి పాల్పడడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలు, ఎలక్ట్రిసిటీ, విఆర్‌ఏలకు వేతనాలు పెంచింది. మరికొన్ని తరగతుల వారికి కొన్ని రాయితీలు ప్రకటించారు. పెంచిన వేతనాలు, ప్రకటించిన రాయితీలకుగాను ముఖ్యమంత్రికి, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు అభినందనల పేరుతో సన్మానాల తంతు సాగిస్తున్నారు. సన్మానాలు చేసేలా రాయితీలు పొందిన తరగతి ప్రజలపై ఒత్తిళ్ళు కూడా చేస్తున్నారు. ఇది పూర్తిగా అధికార దుర్వినియోగం. పెరుగుతున్న ధరలకనుగుణంగా కార్మికుల ఉద్యోగుల వేతనాలు పెంచడం ప్రభుత్వ బాధ్యత. గత నాలుగేళ్ళుగా చంద్రబాబు ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించింది. వేతనాలు పెంచాలని ఆందోళన చేపట్టిన వివిధ తరగతుల కార్మికులపై తీవ్ర నిర్బాంధాన్ని ప్రయోగించింది. మహిళలని కూడా చూడకుండా అంగన్‌వాడీల ఇళ్ళపై దాడిచేసి అర్ధ రాత్రులు అరెస్టులు చేశారు. కార్మిక సంఘాలను సైతం చీల్చాలని ప్రభుత్వం కుట్రలు పన్నింది. వీటన్నింటిని అధిగమించి వివిధ తరగతుల ప్రజానీకం పెద్ద ఎత్తున సాగించిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం వేతనాలు పెంచింది. ఇది పూర్తిగా కార్మికవర్గం పోరాడి సాధించుకున్న పెంపుదల మాత్రమే. కార్మికుల వేతనాల పెంపును కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయం చేయాలని చూడడం పచ్చి అవకాశ వాదం. సన్మాన సభల్లో సాక్షాత్తు ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో తమకు ఓటు వేసి గెలిపించాలని కోరడం అధికార దుర్వినియోగానికి పాల్పడడమే. ఉద్యోగులు, కార్మికులు, ఇతర తరగతుల ప్రజలు గత నాలుగేళ్ళుగా ఎదుర్కొన్న నిర్బంధం మర్చిపోయి తాము చెప్పే పై పై మాటలు నమ్మి మోసపోతారనుకోవడం ప్రభుత్వ భ్రమే అవుతుంది. పోరాడి వేతనాలు పెంచుకున్న విధంగానే భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వ కుట్రలను త్రిప్పి కొట్టాలని సిపియం విజ్ఞప్తి చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి